మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 16.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4
సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 341 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

శుక్రవారం, సూర్యోదయం: 5-44, సూర్యాస్తమయం: 6-41. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: చవితి తెల్లవారుజామున 5-13 వరకు. నక్షత్రం: మూల సాయంత్రం 4-08 వరకు. వర్జ్యం: పగలు 2-23 నుంచి సాయంత్రం 4-06 వరకు, పునర్ వర్జ్యం రాత్రి 2-20 నుంచి తెల్లవారుజామున 4-03 వరకు. రాహుకాలం: ఉదయం 10-35 నుంచి పగలు 12-12 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-19 నుంచి ఉదయం 9-11 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-38 నుంచి పగలు 1-30 వరకు. అమృతకాలం: ఉదయం 9-11 నుంచి ఉదయం 10-55 వరకు. సంకష్టహర చతుర్థి చంద్రోదయం రాత్రి 10-04 గంటలకు.

డౌన్ ట్రెండ్‌లో బంగారం



క్రమేణా తగ్గుముఖం పడుతున్న గోల్డ్ ధరలు
రెండు రోజుల్లో రూ.2,450 పతనం
› 8

రాష్ట్రపతికి గడువు విధించొచ్చా?



గవర్నర్‌కు, రాష్ట్రపతికి ఉన్న అధికారాలేంటి?
మాకు ఆదేశాలు ఇచ్చే అధికారం కోర్టుకు ఉన్నదా?
బిల్లుల క్లియరెన్స్‌పై సుప్రీంకు రాష్ట్రపతి ప్రశ్న
› 7

# కంచను పునరుద్ధరిస్తారా? జైలుకెళ్తారా?

రేవంత్ సర్కారుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం



సీజేఐ బీఆర్ గవాయ్ | జస్టిస్ అగస్టీన్ జార్జ్

- డజను బుల్డోజర్లు తెచ్చి వేల చెట్లను కూల్చేస్తారా?
- వారాంతాన్ని అనుకూలంగా మలుచుకుంటారా?
- పక్కా ప్లాన్‌తోనే ఇదంతా చేశారని తెలుస్తున్నది!
- అడవిని అక్కడ ఎలా పునరుద్ధరిస్తారో చెప్పండి
- లేదంటే సీఎస్, అరడజను అధికారులు జైలుకే!
- సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం తీవ్ర హెచ్చరిక
- 'కంచ గచ్చిబౌలి'పై విచారణ జూలై 23కు వాయిదా

హైదరాబాద్ మే 15 (నమస్తే తెలంగాణ): 'కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అటవీప్రాంతాన్ని పునరుద్ధరిస్తారా? లేదా అధికారులను జైలుకు పంపమంటారా?' అంటూ సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ముందస్తు ప్రణాళిక ప్రకారమే యూనివర్సిటీ పక్కన అటవీ ప్రాంతాన్ని ధ్వంసం చేసినట్టు ప్రాథమిక ఆధారాలను బట్టి తెలుస్తున్నదని ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. అటవీ ప్రాంతాన్ని పునరుద్ధరిస్తారో లేక తమ అధికారులను జైలుకు పంపుతారో రాష్ట్ర ప్రభుత్వమే తేల్చుకోవాలని స్పష్టం › 2వ పేజీలో

**కనుమరుగైన అటవీ ప్రాంతం**

దట్టమైన అడవి
**2.60 ఎకరాలు**

మధ్యరకం
**57.66 ఎకరాలు**

ఓపెన్ ఫారెస్ట్
**17.20 ఎకరాలు**



## తప్పు ఒప్పుకో.. రేవంత్
› 2


హెచ్‌సీయూ భూముల్లో రూ.10 వేల కోట్ల స్కామ్
అడవుల ధ్వంసం పర్యావరణ చట్టాల ఉల్లంఘనే
సీఎం మూర్ఖత్వంతో అధికారులు జైలుకు వెళ్లాలా?
బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు

## ఉద్దేశపూర్వక విధ్వంసమిది!

71 ఎకరాల్లో అడవిని నిర్మూలించారు › 2
నిబంధనలను తుంగలో తొక్కిన సర్కారు
జీవావరణ వ్యవస్థకు పూడ్చలేని నష్టం
కంచ గచ్చిబౌలి భూములపై సీఈసీ నివేదిక

# Rట్యాక్స్ పిడుగు

## కన్‌స్ట్రక్షన్ కంపెనీలు కప్పం కట్టాల్సిందే!




ముఖ్యనేత బంధువర్గం అనధికార సుంకం

లగ్జరీ విల్లా అయితే ఎస్‌ఎఫ్‌టీకి **200/-**

సాధారణ గృహాలైతే ఎస్‌ఎఫ్‌టీకి **100/-**

ఇంతవరకు రాజకీయ పక్షాల ఆరోపణల్లో తరుచూ వినిపిస్తూ వచ్చిన ఆర్-ట్యాక్స్ గురించి ఇప్పుడు వివిధ వర్గాలు ఆందోళన చెందుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో ముఖ్యనేత బంధువర్గం అనధికార సుంకం వసూలు చేస్తున్నదంటూ కొందరు బిల్డర్లు రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేసినట్టు సమాచారం. ఎస్‌ఎఫ్‌టీల లెక్కన రేట్లు ఫిక్స్ చేసి మరీ వసూలు చేస్తున్నారని, కట్టకపోతే హైడ్రా వస్తుందని బెదిరిస్తున్నారని బిల్డర్లు వాపోయినట్టు తెలిసింది.

**రాహుల్‌కు తెలంగాణ బిల్డర్ల ఫిర్యాదు**

**3 క్యాటగిరీలుగా రియల్ ఎస్టేట్ విభజన**
**చదరపు అడుగు లెక్కన 'ట్యాక్స్' ఖరారు**
**కట్టకపోతే హైడ్రా వస్తదంటూ హెచ్చరికలు**

హైదరాబాద్, మే 15 (నమస్తే తెలంగాణ) : హైడ్రా దెబ్బతో ఇప్పటికే కుదేలైన రియల్ ఎస్టేట్ రంగంపై మరో పిడుగు పడ్డట్టు తెలిసింది. సరి కొత్త ట్యాక్స్‌లు అనధికారికంగా అమల్లోకి వచ్చి రియల్టర్లు బెంబేలెత్తుతున్నట్టు సమాచారం. వీరిపై ప్రభుత్వ పెద్దలు ఆర్-ట్యాక్స్‌ను మోపినట్టు విశ్వసనీయంగా తెలిసింది. రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని మూడు విభాగాలుగా చేసి, క్యాటగిరీని బట్టి స్క్వేర్ ఫీట్‌కు ఇంత అని రేటు ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్టు, ట్యాక్స్ కట్టకుంటే హైడ్రా వచ్చి లొంగదీసుకుంటుందని హెచ్చరికలు వస్తున్నట్టు రియల్టర్ వర్గాల్లో చర్చ నడుస్తున్నది. ముఖ్యనేత కనుసన్నల్లో ఆయన బంధువర్గం పర్యవేక్షణలోనే కొనసాగుతున్న ఆర్-టాక్స్ వసూళ్ల బాగోతం ఇటీవల హస్తినకు చేరినట్టు సమాచారం. హైదరాబాద్‌కు చెందిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాహుల్ గాంధీని కలిసి ఫిర్యాదు చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. తెలంగాణలో ఆర్-ట్యాక్స్ పేరుతో బలవంతపు వసూళ్లు చేస్తున్నారని, అసలే ఇండ్ల కొనుగోళ్లు పడిపోయి, వ్యాపారం సరిగ్గా నడవక అప్పుల పాలైన తమకు ఈ ఆర్-ట్యాక్స్ ఆశనిపాతంగా మారిందని ఫిర్యాదులో పేర్కొన్నట్టు సమాచారం. ఆర్-ట్యాక్స్ అనేది ముఖ్యనేత కనుసన్నల్లో › 6వ పేజీలో



సీఎం రేవంత్‌పై గురువారం తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారదకు ఫిర్యాదు చేస్తున్న బీఆర్‌ఎస్ మహిళా నేతలు గొంగిడి సునీత, హేమ, శైలజ, స్రవంతి తదితరులు

# మహిళా మంత్రులే కాళ్లు కడగాల్సింది!

తెలంగాణ ఆడబిడ్డల్ని అవమానిస్తారా?
అందగత్తెలు చెప్పులు వేసుకొని బతుకమ్మ ఆడటం సంప్రదాయమా?
రాణి రుద్రమదేవి, సమ్మక్క-సారలమ్మ అస్థిత్వాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వ చర్యలు
రాష్ట్ర మహిళలకు రేవంత్ క్షమాపణ చెప్పాలి
భగ్గుమన్న బీఆర్‌ఎస్ మహిళా నేతలు
తెలంగాణకు అవమానకరం: గొంగిడి సునీత
సోనియాగాంధీకి సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, సునీత, కోవ లక్ష్మి లేఖ


**ఇదేం దౌర్భాగ్యం?**



మహిళల ఆత్మగౌరవాన్ని పెంచుతామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ఆడబిడ్డలతో విదేశీయుల కాళ్లు కడిగించడం దేనికి సంకేతం? వాళ్ల కాళ్లు కడిగించి టవల్‌తో తుడిపించడం దౌర్భాగ్యం.. ఆడబిడ్డల ఉసురు తగిలి కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలక తప్పదు. తెలంగాణ మహిళాలోకానికి రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలి. - సబిత

హైదరాబాద్, మే 15 (నమస్తే తెలంగాణ) : 'మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన అందగత్తెల కాళ్లను తెలంగాణ ఆడబిడ్డలతో కడిగించడం యావత్ రాష్ట్ర మహిళల ఆత్మగౌరవాన్ని అభాసుపాలు చేయడమే.. ఇది సంప్రదాయం అని చెప్తున్న ప్రభుత్వం మహిళా మంత్రులతో వారి కాళ్లు గడిగిస్తే బాగుండేదేమో.. తెలంగాణ అస్థిత్వానికి ప్రతీక అయిన బతుకమ్మను చెప్పులు వేసుకొని ఆడటం సంప్రదాయమా?' అని బీఆర్‌ఎస్ మహిళా నేతలు భగ్గుమన్నారు. వీరవనితలు రాణి రుద్రమదేవి, సమ్మక్క-సారక్క పుట్టిన నేలపైనే మహిళలకు ఇంతటి ఘోర అవమానం జరగడం › 2వ పేజీలో

## నోట్ల కట్టలు.. బంగారు బిస్కెట్లు!



ఇంట్లో ఎక్కడ చూసినా ఆభరణాలు, ఆస్తిపత్రాలు
ముంబై టౌన్‌ప్లానింగ్ అధికారి ఇంటిపై ఈడీ దాడులు
ముంబై, హైదరాబాద్‌లో 13 ప్రాంతాల్లో సోదాలు › 8
వైఎస్‌రెడ్డికి చెందిన మొత్తం రూ.32 కోట్ల ఆస్తుల సీజ్




## ఆర్థిక ఇబ్బందులతో హోంగార్డ్ ఆత్మహత్య

- రాచకొండ కమిషనరేట్ పరిధిలో గోవర్ధన్ బలవన్మరణం
- వేతనం సమయానికి అందకపోవడంతో మనస్తాపం › 5
- ప్రభుత్వ తీరుతో ప్రతినెలా ఇబ్బంది పడుతున్న ఉద్యోగులు
- సర్కారుపై తీవ్రంగా మండిపడుతున్న హోంగార్డులు




› 5

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

సాగు, ఇంటి నిర్మాణానికి 5 లక్షల అప్పు.. మెదక్ జిల్లాలో ఘటన

# సుంకం.. సంకటం

**అమెరికా ఉత్పత్తులపై భారత్ జీరో టారిఫ్**
బాంబు పేల్చిన ట్రంప్



- ఇండియాను ఇరకాటంలో పెడుతున్న అమెరికా అధ్యక్షుడి నిర్ణయాలు
- టారిఫ్‌పై ఇంకా తుదినిర్ణయం తీసుకోలేదన్న మంత్రి జైశంకర్
- భారత్ నుంచి బయటపడండి.. యాపిల్ సంస్థకు ట్రంప్ సూచన
- పాకిస్థాన్‌తో అంటకాగుతున్న తుర్కియేకు క్షిపణుల విక్రయానికి అమెరికా గ్రీన్‌సిగ్నల్!

భారత్ మీద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కక్షగట్టినట్టే కనిపిస్తున్నది. గురువారం ఒక్కరోజే మూడు విషయాల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు భారత్‌ను ఇబ్బందుల్లోకి నెట్టాయి. వాణిజ్యం కావాలా? వద్దా? అని బెదిరించి భారత్, పాక్‌లను కాల్పుల విరమణపై అంగీకరించేలా చేశానని ప్రకటించుకున్న ట్రంప్.. తాను చెప్తున్న 'వాణిజ్యం' ఏమిటో మెల్లమెల్లగా వెల్లడిస్తున్నాడు.

› 7 అమెరికా ఉత్పత్తులపై జీరో టారిఫ్‌కు భారత్ అంగీకరించిందంటూ ట్రంప్ గురువారం మరో బాంబు పేల్చాడు. దీంతో 'అబ్బే.. అలాంటిదేమీ ఇంకా ఖరారు కాలేదు' అని జైశంకర్ వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. అంతటితో ఆగకుండా భారత్ నుంచి బయటపడాలని ఆపిల్ సీఈవో టిమ్‌కుక్‌కు ట్రంప్ నేరుగానే సూచించారు. అన్నింటికి మించి.. ఇటీవలి 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా పాక్‌కు అన్ని విధాలా సాయపడి భారత ప్రజల తీవ్ర ఆగ్రహానికి కారణమైన తుర్కియేకు అమెరికా మద్దతుగా నిలిచింది. తుర్కియేకు క్షిపణులు విక్రయించేందుకు ట్రంప్ ఒప్పందం చేసుకోవడం అగ్నికి మరింత ఆజ్యం పోస్తున్నది.

• సరస్వతీ పుష్కరాలు ప్రారంభం



సరస్వతీనది పుష్కరాలు గురువారం ప్రారంభమయ్యాయి. అంతర్వాహినిగా ప్రవహిస్తున్న కాళేశ్వరంలో పుష్కరస్నానం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి తదితరులు

## భూసేకరణ పూర్తయిన ప్రాజెక్టులకే నిధులు

- అవసరమైతే ఇంజినీర్ల కమిటీలు వేసుకోండి
- ఇరిగేషన్‌శాఖ అధికారులతో సీఎం రేవంత్

హైదరాబాద్, మే15 (నమస్తే తెలంగాణ): భూసేకరణపైనే దృష్టి పెట్టాలని, అది పూర్తయిన ప్రాజెక్టులకే నిధులు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తేల్చి చెప్పారు. జలసౌధలో నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులతో బుధవారం సాయంత్రం రేవంత్ ప్రత్యేకంగా సమావేశమై ప్రాజెక్టుల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఏడాదికి 5 లక్షల ఆయకట్టుకు నీరివ్వాలని, అలా పూర్తిచేయగలిగే ప్రాజెక్టుల వివరాలను సమర్పించాలని సూచించినట్టు తెలిసింది. పనులు పూర్తిచేసి సాగునీరు ఇవ్వగలిగే ప్రాజెక్టులకే ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేసినట్టు తెలిసింది. అయితే, ప్రాజెక్టుల పూర్తికి భూసేకరణ అడ్డంకిగా మారిందని ఇంజినీర్లు ఈ సందర్భంగా సీఎం దృష్టికి › 5వ పేజీలో



పెద్దపల్లి మండలం నిమ్మనపల్లిలో వడ్లు కొనాలని ఆందోళన చేస్తున్న రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడుతున్న కాంగ్రెస్ నేత అట్ల కుమార్ (కాఫీరంగు చొక్కా వేసుకున్న వ్యక్తి)

## ధర్నా చేస్తున్న రైతులపై కాంగ్రెస్ నేత దౌర్జన్యం

కొనుగోలు కేంద్రానికి వచ్చి వీరంగం
ఆందోళన ఎందుకంటూ దుర్భాష › 5
చితకబాది వెళ్లగొట్టిన రైతులు

## ధాన్యం దోపిడీని ప్రశ్నించిన రైతుపై కేసు!

అన్నదాతలపై కక్షసాధింపు చర్యలు › 5
నిర్మల్ జిల్లా ఎర్వచింతల్‌లో ఘటన



అక్కన్నపేటలో భూభారతి రెవెన్యూ సదస్సులో నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

## భూభారతి సదస్సులో రైతుల నిరసన

నాడు పొన్నం ప్రభాకర్ ఇచ్చిన హామీని అమలు చేయాలి
నందారం రెవెన్యూ సదస్సును అడ్డుకున్న గ్రామస్థులు › 5